నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం, డిసెంబరు 04 2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# కొత్త రేషన్ కార్డుల పై ప్రభుత్వం తర్జనభజన..!!

- ఊహాగానాలకు తెరదించిన సర్కార్
- గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణ
- ఇంకా తేల్చని పౌరసరఫరాల శాఖ
- ప్రభుత్వ ప్రకటన కోసం హోర్డుదారులు ఎదురుచూపు




కొత్త రేషన్ కార్డులు జారీకు సంబంధించి గత కొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు ప్రభుత్వం ఫుల్స్టాప్ పెట్టినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. కార్డుల కోసం ఆన్లైన్లో ఇప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారు. కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఇంతవరకు ప్రభుత్వం దీనిపై ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజానీకానికి కళ్ళు కాయలు కాస్తున్నాయే తప్ప కార్డులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తులు చేసుకున్న వారు, ఇప్పుడు ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నవారు వార్డు, గ్రామ సచివాలయ చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నారు. దీనిపై గ్రామ వార్డు సచివాలయాల్లో సమాధానం చెప్పే వాళ్లే కరువయ్యారు. తమకు అధికారకంగా ఎలాంటి ఉత్తర్వులు రాలేదని రెవెన్యూ, పంచాయతీ, వార్డు సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీనిపై ఇటీవల రాష్ట్ర పౌరసరఫ్రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. ప్రభుత్వం కొత్త కార్డులపై ఇంతవరకు ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని, వెబ్. సైట్ ఏర్పాటు చేయలేదని చెప్పడంతో ఇప్పట్లో కొత్త రేషన్ కార్డుల జారీ జరిగే అవకాశం లేదని నిరీక్షిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త కార్డులు ఇస్తారా లేదా అనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది......

మిగతా 3 లో...

## విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- దివ్యాంగులను ఆదరించండి
- పర్మినెంట్ ఉద్యోగాల కల్పనకు కృషి
- పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి




**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్ టీ ఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధ్యక్షత వహించగా, గుంటూరు పశ్చిమ శాసన సభ్యు రాలు గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోటేశ్వరరావు, పెద్ద ఎత్తున దివ్యాంగుల పిల్లలు, టీచర్లు, అసోసియేషన్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మిగతా 3 లో...

## అత్యుత్తమ క్రీడా విధానాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

- ప్రభుత్వ చీఫ్ విప్ జీ.వీ. ఆంజనేయులు వెల్లడి
- అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ విజేతలను అభినందించిన జీవీ



**శావల్యాపురం, మేజర్ న్యూస్**

దేశంలోని మిగిలిన ఏ రాష్ట్రాలతో పోల్చినా ఆంధ్రప్రదేశ్‌లోనే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యుత్తమ క్రీడా విధానం అమల్లోకి రాబోతోందని తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. క్రీడాకారులకు అన్ని విధాల సహాయ, సహకారాలు అందించేలా తీసుకుని వచ్చిన నూతన విధానంపై అన్నివర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని అన్నారాయన. ఈ నేపథ్యంలోనే

మిగతా 6 లో...

## 200 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

### జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

జిల్లాలో ప్రభుత్వ శాఖలకు 200 రోజుల యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లాలో 200 రోజుల యాక్షన్ ప్లాన్ పనులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి పురోగతిపై శాఖల వారీగా జిల్లా కలెక్టర్ మిగతా 6 లో...

## అంతర్జాతీయ దివ్యాంగులు దినోత్సవ వేడుకలు





నూజెండ్ల మేజర్ న్యూస్:- అంతర్జాతీయ దివ్యాంగులు దినోత్సవం సదర్భంగా మంగళవారం మండలంలోని స్థానిక సహిత విద్య వనరుల కేంద్రం(భవిత)లో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పుష్పేంద్ర పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పేంద్ర మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దివ్యాంగులు తమ ప్రతిభను చాటుకునేందుకు వారికి అవకాశాలు కల్పించేందుకు ఎన్నో కార్యక్రమాలు ప్రవేశ పెట్టిందని లక్ష్యానికి వైకల్యం అడ్డురాదని, అనుకున్నది సాధించాలనే ధైర్యం దివ్యాంగులకు ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనువాసు రావు, నాగమణి, సహిత కేంద్రం ఉపాధ్యాయులు రంగ రావు, యలమంద రావు, సి ఆర్పి మంజ్లీష, సుభాని పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళను అరెస్టు చేసిన రూరల్ సీఐ ప్రభాకర్



నూజండ్ల మేజర్ న్యూస్: మండలంలోని రవ్వారం సమీపంలోని కొండ వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 8 మంది ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.1,03,500/- నగదు, ద్విచక్ర వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ ప్రభాకర్ తెలిపారు.

## దుగ్గిరాల,చింతలపూడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది



దుగ్గిరాల, మేజర్ న్యూస్: దుగ్గిరాల మండల పరిధిలోని దుగ్గిరాల, చింతలపూడి గ్రామాలలో మంగళవారం దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి శిరీష ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి.శిరీష పాల్గొని వరి పంట తదుపరి పంటలుగా పండిస్తున్న మొక్కజొన్న, జొన్న, పెసలు పంటలను ప్రధానమంత్రి ఫసల్ యోజన కింద పంటల బీమా పథకం గురించి తెలియజేశారు .రైతులు మొక్కజొన్నకు 114 రూపాయలు, జొన్న కు 48 రూపాయలు ,పెసలు 45 రూపాయలు ఎకరమునకు ప్రీమియం చొప్పున దగ్గరలోని ఆర్బికే సెంటర్ వద్ద ఆధార్, భూమికి సంబంధించి రికార్డులతో నమోదు చేసుకోవాలని శిరీష తెలిపారు. తదనంతరం మట్టి నమూనా. పరీక్ష పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్ బాబు, విఏఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా 25 మహాసభలు జయప్రదం చేయండి



మాచవరం, మేజర్ న్యూస్ : ప్రజా ఉద్యమాల సారధి సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా 25వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మాచవరం మండలంలో గోడపత్రికలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల, మాచవరం మండలాల సమన్వయ కమిటీ కన్వీనర్ తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరము పోరాడుతూ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిపిఎం జిల్లా మహా సభలు నరసరావుపేటలో ఈనెల 6 ,7, 8 వ తేదీల్లో జరుగుతున్న సందర్భంగా కార్మిక, కర్షక సోదరులందరూ పెద్ద ఎత్తున జరిగే ర్యాలీ ,బహిరంగ సభలో పాల్గొనాలని కోరుతున్నాం. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ, ప్రైవేటీకరణ హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుందని, ఈ విధానానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్వహిస్తుందని, అదేవిధంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీలు పెంపు, నిత్యావసరవస్తుల ధరలు పెంచి భారాలను మోపుతుందని, వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించుట రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తుందని, అదేవిధంగా పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, సిమెంటు పరిశ్రమలకు, తీసుకున్న భూముల లో పరిశ్రమలు వెంటనే నిర్మించాలని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ,అప్పటివరకు పరిశ్రమకు భూములు ఇచ్చిన రైతులని సాగు చేసుకుని ఇవ్వాలని తదితర డిమాండ్ల కోసం నిరంతరం పోరాడే సిపిఎం మహాసభల్లో పాల్గొనటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర పూర్వప కార్యదర్శి కామ్రేడ్ పి .మధుగారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు గారు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి. కృష్ణయ్య గారు ,హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు కావున మాచవరం మండలంలోని ప్రజానీకం అందరు పెద్ద ఎత్తున నరసరావుపేటలో శుక్రవారం జరిగే సిపిఎం ర్యాలీ ,బహిరంగ సభలో పాల్గొనాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాం. మహాసభల గోడపత్రిక ఆవిష్కరించిన వారిలో సిపిఎం మండల నాయకులు గోపిశెట్టి సత్యనారాయణ, షేక్, సైదా, షేక్ అల్లావుద్దీన్, అబ్బుల, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం అనివార్యం చీఫ్ విప్ జీవీ



వినుకొండ, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరిగే సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులంతా గెలవాలని పిలుపునిచ్చారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి మండలాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. సరైన సమన్వయంతో వ్యవహరించి, రైతుల సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థుల విజయాన్ని ఖాయం చేయాలని సూచించారు. సమయం తక్కువగా ఉన్నందున ఎలాంటి పొరపాట్లు జరగకుండా కృషి చేయాలని శ్రేణులను ఆదేశించారు.

## ఘనంగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు



పెదకాకాని,మేజర్ న్యూస్ : పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 14వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి గనివాల్ అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఎల్ ఈ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనంద రావు, టీచర్ హేమలత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వాడకాలు తగ్గించాలి

♦ఈనెల 15న రబీ పంట నమోదు ఆఖరి తేదీ ♦మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి

పెదకాకాని,మేజర్ న్యూస్:- మిరపలో అత్యధికంగా రసాయనిక ఎరువులను వాడుతున్నారని, వాటి వినియోగం తగ్గించి సేంద్రియ, జీవన ఎరువులను వాడాలని మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెదకాకానిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిరప, మినుము పంటలను రైతులతో కలిసి పరిశీలించి సమగ్ర సస్యరక్షణ విధానాలను సూచించారు. రవి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంట బీమా పథకం ద్వారా రైతులు స్వచ్ఛందంగా సమీప కామన్ సర్వీస్ సెంటర్ కు ఆధార్ కార్డు, లీజు ఒప్పంద పత్రం( అద్దె రైతులు), పంట సాగు విస్తీర్ణ సర్టిఫికెట్లను (గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్,వీహెచ్ఏ, రైతు సేవా కేంద్రం ఇన్చార్జి ద్వారా జారీ



చేసింది) ఉండాలన్నారు. మొక్కజొన్న పంట ఎకరానికి రూ. 114, జొన్న పంటకు రూ.48, మిరప పంటకు రూ.50,పెసర పంట ఎగరానికి రూ.45 లను బ్యాంకులో రైతులు ప్రీమియం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పై ప్రభుత్వం తర్జనభజన..!!

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారని ఆరు నెలలుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు తాజాగా డిసెంబర్ 2 నుంచి దరఖాస్తులే స్వీకరిస్తారనే ప్రచారం కూడా ముమ్మరంగా జరుగుతుంది.


దీంతో జనం సచివాలయాలకు క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వంలో సచివాలయాల నుంచే రేషన్ కార్డులు జారీ చేయడంతో ఈసారి కూడా అలాగే చేస్తారనే ప్రచారంతో వీరు సచివాలయాలకు వెళ్తున్నారు. వారికి అక్కడ షాకులు తప్పట్లేదు.

రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 1.50. కోట్లకు పైగా రేషన్ కార్డులున్నాయి. వీటిలో వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, రాజకీయ పార్టీల కార్యకర్తల చేతుల్లో ఉన్నాయి. వీటిని తొలగించకుండా కొత్త కార్డులు జారీ చేస్తే సమస్యలు తప్పవు. దీంతో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం ఇంకా కసరత్తు చేస్తూనే ఉంది. ఆలోపు రాష్ట్రంలో కొత్త కార్డుల జారీపై పెద్ద ఎత్తున ప్రచారం మొదలైంది.. ఇవి కాస్తా పరాకాష్టకు చేరింది,వాస్తవానికి కొత్త రేషన్కార్డులకుసంబంధించి ప్రభుత్వం నుండి ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడ లేదు.అలాగే డిసెంబర్ 2నుండి దరఖాస్తుల స్వీకరణ అంటూ జరుగుతున్న ప్రచారం కూడా ఒట్టిదేనని తేలిపోయింది. ఇదే అంశంపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేషీని సంప్రదిస్తే తాము ఇప్పటివరకూ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని చెప్పేసారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ రేషన్ కార్డుల జారీకి ఎటువంటి ఆప్షన్ కూడా ఇవ్వలేదన్నారు.

**కాబట్టి ప్రజలు ఊహాగానాలు నమ్మొద్దని సూచిస్తున్నారు.**

త్వరలో పాత రేషన్ కార్డులు తొలగించి వారి స్థానంలో కొత్త కార్డులు ఏర్పాటు చేసిన తరువాత దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ జారీ చేస్తారని ప్రభుత్వం చెబుతోంది. జనవరి నుంచి మార్చి లోపు ఈ ప్రక్రియ ఉండొచ్చని చెప్తున్నారు. కానీ ఇప్పటికే జరుగుతున్న ప్రచారంలో పలు చోట్ల సచివాలయాల చుట్టూ జనం తిరుగుతూనే ఉన్నారు.

# పేదరికంతో ఏ ప్రాణం పోకూడదనే సీఎం చంద్రబాబు సంకల్పం చీఫ్ విప్ జీవీ



వినుకొండ, మేజర్ న్యూస్ సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అవసరానికి డబ్బుల్లేక ఏ ఒక్కరి ప్రాణం పోకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నా రు ప్రభుత్వ చీఫ్‌విప్. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకే అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి నుంచి సత్వరం చేయూత అందిస్తున్నట్లు తెలిపారు ఆయన. వినుకొండ మండలం నరగాయపాలెం గ్రామానికి చెందిన వెన్నా కృష్ణమ్మ కుటుంబానికి మంగళవారం రూ.65వేల సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని స్వయంగా అందించారు చీఫ్‌విప్ జీవీ. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు కృష్ణమ్మ. ఆ నేపథ్యంలోనే ఆర్థిక ఇబ్బందుల వలన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కును కృష్ణమ్మ కుటుంబసభ్యులకు చీఫ్ విప్ జీవీ అందజేశారు.

# విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో భాగంగా విభిన్న ప్రతిభావంతులను సమాజంలో భాగస్వామ్యులను చేసి వారిని స్కూల్స్ లో గాని , జాబ్స్ లో గాని , మనకు ఏదైతే అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయో వారికి కూడా అవే కార్యక్రమాలు వర్తింపు జరిగేలా చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతున్నదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చిన్న పిల్లల స్ట్రీమింగ్ నుండి స్కూల్స్ లోని స్పెషల్ చిల్డ్రన్ల వరకు సమగ్ర శిక్ష నుండి స్పెషల్ ఎడ్యుకేషన్ , భవిత సెంటర్ ద్వారా చేయుతనందిస్తున్నట్లు తెలిపారు. అదే కాకుండా జిల్లా స్థాయిలో డిగ్రీ స్థాయి పై చదువులు చదువుకోవడానికి హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని , స్కాలర్ షిప్ లు అందించడం కూడా జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల కుటుంబాల ఆర్థిక ఇబ్బందులకు సపోర్ట్ గా వుండడానికి పెన్షన్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని , పెన్షన్ మూడు వేల రూపాయల నుండి ఆరు వేలకి పెంచి అందించడం జరుగుతున్నదన్నారు. బెడ్ కు పరిమితమైన వారికి రూ.15,000 /- ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యారంగమే కాకుండా పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలకు బ్యాక్ లాగ్ వేకెన్సీల ద్వారా భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అవుట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ నిర్వహిస్తున్నామని , ఉద్యోగ కల్పనలో వంద శాతం రిజర్వేషన్ పాటించడం జరుగుతుందని తెలియజేశారు. దివ్యాంగులు ఎవరైనా వ్యాపారం చేసుకోవడానికి లోన్స్, సబ్సిడీ లు కూడా అందజేయడం జరుగుతుందన్నారు.



గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి , వారి యొక్క ఉన్నతికి సమాజం మొత్తం కూడా ముందుకు రావాలనే సంకల్పంతో ఐక్యరాజ్య సమితి ఈ రోజును అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ రోజు దివ్యాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలు రచిస్తున్నాయని , వారి అభ్యున్నతి కోసం ముందుకు వెళుతున్నాయన్నారు. దివ్యాంగులు పారా ఒలంపిక్స్ లో వీరిదైన ముద్ర వేస్తున్నారని , మామూలు మనుషుల కంటే వీరు సాధిస్తున్న విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా సమాజంలో నిలబెడుతున్నాయన్నారు. కాబట్టి మానసిక వైకల్యం ప్రధాన వైకల్యంగా భావించాలే తప్ప , శారీరక వైకల్యాన్ని పరిగణించకూడదని కోరుకుంటూ సమాజంలో ఒక అవేర్నెస్ కావాలని కోరుకుంటున్నానన్నారు. ఒకరికొకరు సహాయం చేస్తే ఎక్కడా కూడా అంగవైకల్యం అనేది వుండదని , ప్రతి ఒక్కరికి మరొక్క సారి అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ కోటేశ్వర రావు మాట్లాడుతూ నేడు ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల పండుగను చాలా ఘనంగా నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలోని దివ్యాంగులు కూడా సమాజంలో భాగమని , వారి కష్టాలు తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు , గతంలో వారు ముఖ్యమంత్రిగా ఉండగా ఏయే కార్యక్రమాలు కొనసాగించారో వాటినన్నింటిని పునరుద్దరిస్తున్నా రన్నారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాలు దివ్యాంగులు ఎంతో ఇబ్బందులకు గురైనారని , వారికి పెన్షన్ పెంచలేదని , ఈ అంశాన్ని ముఖ్యమంత్రి గుర్తించి పెన్షన్ మూడు వేల నుండి ఆరు వేల రూపాయలకు పెంచారని , ఎవరైతే మంచంలో వుండి తల్లితండ్రులపై ఆధారపడి వున్న వారికి రూ. 15,000/- లు ఇస్తూ , ఈ రాష్ట్రంలో వున్నటు వంటి దివ్యాంగులకు నేను వున్నానని చెప్పారని , అందుకే దివ్యాంగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేవుడని గర్వంగా చెపుతున్నానన్నారు. దివ్యాంగులకు ప్రాధాన్యం ఇస్తూ గతంలో విభిన్న ప్రతిభావంతుల ఛైర్మెన్ గా చేసిన నన్ను ఈ రోజు గ్రంధాలయ సంస్థకు అధ్యక్షునిగా చేశారంటే ఎన్డిఏ కూటమికి విభిన్న ప్రతిభావంతులపై ఎంత ప్రేమ వుందో తెలియ జేస్తుందన్నారు. కార్యక్రమంలో తొలుత విభిన్న ప్రతిభావంతు లైన పిల్లలతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, శాసన సభ్యురాలు గళ్ళా మాధవీతో కలసి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం దివ్యాంగ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ చెస్ పోటీలు ఆడుతున్న దివ్యాంగుల ప్రతిభను ఎంతో ఆశక్తిగా తిలకించారు.

కార్యక్రమం అనంతరం ముగ్గురు దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు , మరో ముగ్గురికి టచ్ స్మార్ట్ ఫోన్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ దివ్యాంగ అసోసియేషన్ సభ్యులకు , ఎన్జీఓ లను దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధులు శాఖ ఏడి సువార్త , డియం అండ్ హెచ్ ఓ డా. విజయ లక్ష్మీ , బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి , గుంటూరు పశ్చిమ బుమండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, దివ్యాంగులు , వివిధ సేవా సంస్థల సభ్యులు ఎన్జీఓ లు తదితరులు పాల్గొన్నారు.



# వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దు

## - సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కొ ఆర్డినేటర్ విజయలక్ష్మి



గుంటూరు మేజర్ న్యూస్ : వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దని, లోపాలను శాపాలుగా భావించవద్దని సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కొ ఆర్డినేటర్ విజయలక్ష్మి అన్నారు. గుంటూరు శారదానికేతన్ స్కూల్ లోని స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజయ లక్ష్మి మాట్లాడుతూ సమగ్ర, సుస్థిర భవిత కోసం దివ్యాంగులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి,వ్యక్తిగత శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని అన్నారు. దివ్యాంగులలో సామాజిక చైతన్యం కల్పించి,వారిని సమాజంలో భాగస్వామ్యం చేసేందుకు, సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించేందుకు, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.జిల్లా సహితా విద్యా కోఆర్డినేటర్.ఎన్. శ్రీనివాస రావు మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రాధాన్యతను వివరించడం జరిగినది, ప్రభుత్వము సమగ్ర శిక్ష విద్యాశాఖ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్నది ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించి దివ్యాంగ బాల బాలికలకు విద్యను అందిస్తూ వారూ సమాజంలో భాగస్వాములు అయ్యేటట్లుగా తీర్చిదిద్దడం జరుగుతుంది ఈ భవిత కేంద్రాలలో ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్య,స్పీచ్ థెరపీ, లాంటి కార్యక్రమముల ద్వారా దివ్యాంగ బాలబాలికలకు ప్రత్యేక ఉపాధ్యాయులు బోధించడం జరుగుతుంది. ఈ భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేయడం జరిగినది, ప్రతి విద్యార్థి పాఠశాలలోనే ఉండాలని ప్రతి దివ్యాంగ బాలబాలికలకు ట్రాన్స్పోర్ట్ ఎస్కార్టు అలవెన్స్ స్టయిఫండ్ ఇంటి వద్దకే విద్యా కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని పెంచే లాగున ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేయడం జరిగింది . గుంటూరు వెస్ట్ ఎంఈఓ నాగేంద్రమ్మ మాట్లాడుతూ సకలాంగులతో సమానమని ఇలాంటి దివ్యాంగులు ఎన్నో వినూత్న కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను చాటడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ ఎంఈఓ లు రమణయ్య మాట్లాడుతూ అంగవైకల్యాన్ని జయించి ఎన్నో విజయాలను సాధిస్తూ ఐఏఎస్ లాంటి ఉన్నతమైన ఉద్యోగాలను పొందుతూ మంచి స్ఫూర్తిని ఇస్తున్నారని, సమగ్ర శిక్ష ద్వారా పిల్లలకు ఎన్నో సౌకర్యాలను విద్యాశాఖ అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎంఈఓ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ సహిత ఉపాధ్యాయుల దివ్యాంగుల గురించి వారి చట్టాలను గురించి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగినది, భవితా కేంద్రాలకు తమ పిల్లలను పిలుచుకొని వచ్చి ఉత్తమమైన సేవలను పొందవలసినదిగా తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది ఈ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి ఆటల పోటీలందు దివ్యాంగ బాల బాలికలకు బహుమతులను అందజేయడం జరిగినది.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐకి సన్మానం



దాచేపల్లి, మేజర్ న్యూస్ : దాచేపల్లి మండలం నూతన సీఐగా భాస్కర్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను గ్రామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన ను దుశాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంగా సైదులు పాల్గొన్నారుద

# జీఎంసీలో సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించాలి

## - మేయర్‌ని కోరిన జీఎంసీ ట్రేడ్ యూనియన్ నాయకులు



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు గ్రాండ్ గా నిర్వహిస్తామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్ ట్రేడ్ యూనియన్ నగర పాలక సంస్థ కమిటీ నాయకులు మేయర్ ని సంపత్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలను నిర్వహిస్తున్నారని, అలాగే ఈ సంవత్సరం కూడా సెమి క్రిస్టమస్ వేడుకల నిర్వహణకు నగర పాలక సంస్థ అధికారులతో కమిటీ వేసి, సదరు కమిటీలో తమ యూనియన్ నాయకులను కూడా భాగస్వాములను చేసి, ప్రోటోకాల్ ప్రకారం రాజకీయ నాయకులు మరియు అధికారులను ఆహ్వానించి ఉద్యోగులు మరియు కార్మికుల సమక్షంలో వేడుకలను నిర్వహించాలని మేయర్ ను కోరారు. స్పందించిన మేయర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు గ్రాండ్ గా నిర్వహిస్తామన్నారు. ప్రతి సంవత్సరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి, రంజాన్, క్రిస్టమస్ వేడుకలను నిర్వహిస్తున్నామని, అదే తరహాలో ఈ సంవత్సరం కూడ సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహిస్తామన్నారు. యూనియన్ నాయకులు, కార్మికులు తేదీ ఖరారు చేసినట్లైతే, సదరు తేదీన సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుట జరుగుతుందన్నారు. సదరు కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈదులమూడి మధుబాబు, విలియమ్స్, యాకోబు,రామయ్య,ఏసుబాబు,చంద్రశేఖర్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## • ఎమ్మెల్యే గళ్ళా మాధవి • సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పెర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను, సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు మంజూరుకు ప్రభుత్వము నుండి మార్గదర్శకాలు రాలేదని, ప్రజలు ఎవరు కూడా గందరగోళానికి గురి కావద్దని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు చెందిన పలువురికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి సిఫార్సుతో 7 మందికి మొత్తం రూ. 10,60,661/- లు మంజూరు అయ్యాయి. మంగళవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో వీరందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేయటం జరిగింది. ఆపద కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకు లాగా అండగా నిలుస్తున్నారని లక్షలాది రూపాయలు మంజూరు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు, బండారు వెంకటేశ్వరావు, దలవాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలపై అవగాహన



ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ : సాగు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరు సంసిద్ధంగా ఉండాలని ముప్పాళ్ళ తహసీల్దార్ భవాని శంకర్ పేర్కొన్నారు. మంగళవారం పోలింగ్ అధికారి , సహాయ పోలింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు తీసుకోనవలసిన చర్యలను వివరించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీజే విలియమ్స్, డిటి లక్ష్మీ ప్రసాద్, ఇ పిఓపి ఆర్డి రూపవతి, ఇరిగేషన్ అధికారులు హాజరు అయినారు.

# ఉత్తమంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా పాలసీ

### శాప్ చైర్మన్ రవి నాయుడు

### ఏ ఎన్ యు లో ముగిసిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్:–ఆంధ్రప్రదేశ్ క్రీడా పాలసీ ఎంతో ఉత్తమంగా నిలుస్తుందని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో అంతర వర్సిటీల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాగార్జున యూనివర్సిటీ అనటం కంటే ఆచార్య నాగార్జున క్రీడా యూనివర్సిటీ అనటం సరైన నిర్ణయంగా అన్నారు.ఎందుకంటే ఇక్కడ అధిక సంఖ్యలో క్రీడా సౌకర్యాలు, వసతులు ఉన్నాయని, నిరంతరం క్రీడా పోటీలు జరుగుతున్నాయన్నారు. నూతన రాజధానికి అతి దగ్గరలో ఉన్న ఈ యూనివర్సిటీ క్రీడా యూనివర్సిటీగా రూపాంతరం చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులు ఓటమిని విజయానికి మెట్టుగా తీసుకోవాలని ఆయన సూచించారు. నూతన క్రీడా పాలసీ ద్వారా రానున్న రోజుల్లో రాష్ట్రంలో జాతీయస్థాయి క్రీడలతో పాటు ఒలింపిక్స్ కూడా నిర్వహించే అవకాశాలు ఉండేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గుర్తించి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.జాతీయస్థాయి క్రీడలు రాష్ట్రంలో జరగాలని అందుకు నాగర్జున యూనివర్సిటీ కూడా ఒక వేదిక నిలవాలని అన్నారు. ముఖ్యమంత్రి కి స్పష్టమైన ఆలోచన క్రీడలు పట్ల ఉందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్రానికి నిధులు ,స్థలాలు, ఆస్తులు అన్ని పోయాయని గుర్తు చేశారు. తద్వారా ఇక్కడ క్రీడా వ్యవస్థ దెబ్బతిన్నదని వివరించారు. వాటిపై అధ్యయనం చేసి నేడు నూతన క్రీడా పాలసీని




తీసుకొచ్చినట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రధాన అజెండాగా క్రీడా పాలసీ ఉంటుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న వీసీ గంగాధర రావు, రెక్టర్ కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ సింహాచలం, క్రీడా శాఖ అధిపతి పాల్ కుమార్ లను అభినందించారు. విసి మాట్లాడుతూ గెలిచిన క్రీడాకారులను అభినందించారు. పతకాలు సాధించని క్రీడాకారులు మరింతగా కృషి, పట్టుదలను అలవర్చుకొని రానున్న క్రీడల్లో పతకాలు పొందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అలాగే త్వరలో జరగనున్న జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రాణించి ఆయా వర్సిటీలకు పేరు తేవాలని సూచించారు. నాగార్జున యూనివర్సిటీలో ఉన్న క్రీడా సౌకర్యాలను వినియోగించుకొని రాష్ట్ర ప్రభుత్వం పలు క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించాలని వీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, వ్యాయామ విద్య డైరెక్టర్, పోటీల నిర్వహణ కార్యదర్శి ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాన్సన్, ఆచార్య ప్రమీల రాణి, వెయిట్ లిఫ్టింగ్ పోటీల పరిశీలకులు బడేటి వెంకటరామయ్య, ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఒలింపిక్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కార్యదర్శి దిల్షా బాబు, ఒలింపియన్ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మున్సిపల్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్

గుంటూరు, మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ మున్సిపల్ కార్పోరేషన్ స్టడీ టూర్ లో భాగంగా 2 వ రోజైన మంగళవారం గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు జైపూర్ గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ రుక్మిణి రియార్ ఐఏఎస్ తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జైపూర్ లో రోడ్ల నిర్వహణ, పారిశుధ్య పనులు, హోర్డింగ్స్ పాలసీ, కేబుల్ వైర్ల తొలగింపు, డంప్ యార్డ్ లను పార్క్ లుగా అభివృద్ధి చేయడం వంటి పలు అంశాలను చర్చించారు.అనంతరం కమిషనర్ బృందం జైపూర్ నగరంలో క్షేత్ర స్థాయిలో వివిధ వార్డ్ లను నేరుగా పరిశీలించి, స్థానికులు, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నేరుగా తడి పొడి వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించడం, ఒక ఈఆటో ద్వారా షుమారు 8 వందల ఇళ్ల నుండి వ్యర్థాలను సేకరించడం పరిశీలించారు. కమ్యూనిటి కంపోస్టింగ్ లో భాగంగా స్థానికులు ప్రతాప్ అగర్వాల్ మట్టి కుండల ద్వారా మట్కా కంపోస్టింగ్ చేసే విధానాన్ని పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. సులబ్ నిర్వహిస్తున్న పబ్లిక్ టాయ్ లెట్స్ ని పరిశీలించి చాలా పరిశు భ్రంగా నిర్వహించడం, అందులో శానిటరీ న్యాప్ కిన్స్ వెండింగ్ మెషిన్ కూడా ఉండడం, ఉపయోగించిన న్యాప్ కిన్లను దహనం చేయడానికి యంత్రాలు ఉండడం చూశారు. ఆర్ఆర్ఆర్



యూనిట్ ని పరిశీలించి, అక్కడి ఏర్పాట్లను గమనించారు. జైపూర్ డెవలెప్మెంట్ అథారిటి నిర్వహిస్తున్న మసాలా చౌక్, ఫుడ్ కోర్ట్ లను పరిశీలించి, అక్కడి పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై సిబ్బందిని ప్రశంసించారు. జైపూర్ సన్ రైజ్ ట్రస్ట్ స్వయం సహాయక సభ్యుల ద్వారా నిర్వహించే పశువుల సంరక్షణ పాయింట్, మూలికా రసాలు, సహజ సౌందర్య సేంద్రీయ ఉత్పత్తులు, మార్కెటింగ్ విధానంను పరిశీలించారు. స్థానిక బల్క్ వేస్ట్ జనరేటర్ హెరిటేజ్ గ్రాండ్ యునియారా హోటల్ లో ట్రీట్మెంట్ ప్లాంట్, హోటల్ నిర్వహణ, తడి వ్యర్థాలను మీథెన్ బయోగ్యాస్ గా ప్రాసెస్ విధానంను పరిశీలించారు.

## ఇంటింటా రక్తపూతల సేకరణ

తెనాలి, మేజర్ న్యూస్. స్థానిక బీసీ కాలనీ లో రక్తపూతల ఇంటింటికి తిరిగి రక్తపూతల సేకరణ మంగళవారం జరిగింది. అసిస్టెంట్ మలేరియా అధికారి



చిరసాని ప్రభాకర రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్,ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకరరావు,షేక్ బాషీద్ ఏఎన్ఎం కొండమ్మ ఆశా కార్యకర్తలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## మీతో -మేము- మీ రక్షణ-మా బాధ్యత :ఎస్సై సతీష్




మాచవరం, మేజర్ న్యూస్ : విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన జాగ్రత్తలు తెలిపే విధంగా రూపొందించిన వినూత్న కార్యక్రమం మీతో మేమును ప్రారంభించిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మాచవరం జడ్పీ హైస్కూల్లో నిర్వహించడం జరిగిందని మాచవరం ఎస్సై సతీష్ అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి సైబర్ లింక్స్ వస్తున్నప్పుడు వాటిని ఓపెన్ చేయకుండా ఏవిధంగా జాగ్రత్తపడాలో విద్యార్థులకు తెలియజేశారు. మహిళల పట్ల రక్షణ లో పోలీసు వారి పాత్ర, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వారిని చట్ట పరంగా ఏ విధంగా శిక్షించాలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ డ్రగ్స్ అక్రమ రవాణా నిర్వహించిన డ్రగ్స్ వాడుతున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అని సందర్భంగా కోరారు చిన్న వయసు నుండి విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకరపర్తి సురేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆశాలకు ఎయిడ్స్ పై అవగాహన



మాచవరం, మేజర్ న్యూస్. మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆషాడే కార్య క్రమం నిర్వహించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ సీత మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతినెల మొదటి మంగళ వారం ఆషాడే కార్యక్రమం నిర్వహిస్తా రని ఆమె అన్నారు. పీహెచ్ ఎన్ రోజ్ మేరీ మాట్లాడుతూ ఆశ డే సందర్భంగా ఆశాలకు హెచ్ఐవి ,ఎయిడ్స్ పై అవగాహన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పౌష్టికాహారం, న్యూట్రిషన్, పలు కార్యక్రమాల గురించి ఆశాలకు వివరించడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి నెలలో ఆశా వర్కర్లు చేసే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాటి వీర వనిత నాయకురాలు నాగమ్మ

దాచేపల్లి, మేజర్ న్యూస్. పల్నాటి వీరాధన ఉత్సవాల్లో భాగంగా, కోడిపోరు సందర్భంగా దాచేపల్లి నగర పంచాయతీలోని మాచర్ల సర్కిల్ వద్ద ఉన్న నాయకురాలు నాగమ్మకు ,గురజాల రాజ్యం తరపున పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలనాటి చరిత్రలో నాయకురాలు నాగమ్మ బ్రహ్మనాయుడు మధ్య జరిగిన పోరును కోడిపందాలు పల్నాటి యుద్ధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాలపాడు సర్పంచ్ జంగా సురేష్,ఇండిపెండెంట్ కౌన్సిలర్ షరీఫ్, అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ ముస్తఫా మౌలానా,బెహరా వెంకట శ్రీనివాసరావు, కనిగిరి విశ్వనాథం మాజీ మార్కెట్ యార్డ్, మాజీ సర్పంచ్ మా శెట్టి పుల్లారావు, గద్దల వేదమని, ముస్యం వెంకటేశ్వర్లు, మంద,బెంజిమెన్, కొప్పుల శ్రీనివాసరావు, మెకానిక్ షరీఫ్, ఇమ్మిడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ క్రీడా విధానాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కలెక్టర్ల కాన్ఫరెన్స్ డిసెంబర్ రెండో వారంలో నిర్వహించనున్నారని,యాక్షన్ ప్లాన్ లో శాఖల వారీగా నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులు వేగవంతం చేసి పనుల పురోగతిపై అప్డేట్ నివేదిక అందించాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, పొలాలకు మంజూరు చేసిన డ్రిప్, స్ప్రింకర్లు ఏర్పాటు . మన బడి – మన భవిష్యత్ పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామల్లోని ఎస్ డబ్ల్యు పీ సీ షెడ్లలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో మరమ్మత్తు పనులకు జిల్లా మినరల్ నిధులు వినియోగంను పరిశీలించాలన్నారు. శ్రీ శంకరన్ నాలెడ్జి సెంటరు పనులు పూర్తి చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ, మెప్మా, డీఆర్డీఏ, విభిన్న ప్రతిభావంతులు, ఉద్యాన శాఖ, పరిశ్రమల శాఖ, ఉపాధి హామీ పథకం, ఏపీఐఐసీ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఐసీడీఎస్, ఆర్ అండ్ బీ, ఎక్సైజ్, విద్యుత్, కార్మిక శాఖ, స్కిల్ డెవలప్మెంట్, వైద్యారోగ్య శాఖలలోని కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సక్రమంగా అమలు చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మీ, బీసీ కార్పోరేషన్ ఈడీ దుర్గాబాయి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి, ఎక్సైజ్ సూపరిడెంట్ వి అరుణ్ కుమారి,ఉద్యాన శాఖ ఏడీ రవీందర్ బాబు, మత్స్యశాఖ ఏడీ గాలి దేముడు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి డీఎస్ఓ కోమలి పద్మ, విభిన్నప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, భూగర్భజలవనరులశాఖ డీడీ వందనం, ఎపీఎంఐపీ పీడీ వజ్రశ్రీ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి,మార్కెట్ యార్డ్ ఏడీ రాజబాబు, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, విద్యాశాఖ అధికారి రేణుక, డీపీఓ సాయికుమార్, డీఎస్ఓ కోమలి పద్మ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఓబులేసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 200 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

తన నియోజవర్గం పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని, అత్యుత్తమ క్రీడాకారులకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ శావల్యా పురం క్రీడాకారులు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిశారు. రాష్ట్రస్థాయి బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఛాంపియన్ షిప్ సాధించిన సందర్భంగా వారందరినీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందించారు. గత నెల 29, 30 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలులో జరిగిన అంతర్ జిల్లా బాలికల(అండర్-17) బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్ సాధించింది. వరసగా రెండోసారి ఈ ట్రోఫీ సాధించడం విశేషం. అదేవిధంగా ఈ ఏడాది జరిగిన సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ క్రీడల్లో ప్రతిభ కలిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే వారికి రాష్ట్ర ప్రభుత్వం పట్టం కట్టనుందన్నారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారుల వెన్నంటి ఉండి ప్రోత్సహించనుందని తెలిపారు. ఒలింపిక్స్ క్రీడల్లో పతకాలు సాధించిన వారికి గరిష్ఠంగా రూ. 7 కోట్లు, కనిష్ఠంగా రూ. 3 కోట్లు, పోటీల్లో పాల్గొన్నవారికి రూ. 15 లక్షలు వంటి ప్రోత్సాహాలు, రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల పెంపు వంటి అనేక నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారని, తద్వార క్రీడలు, క్రీడాకారులకు ఎంతో మద్దతు లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరరావు, పీడీ రాధాకృష్ణమూర్తి, వినుకొండ మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె జుల్ఫుల్లా ఖాన్, శావల్యాపురం ఎంఈవో ఎం. సాంబశివరావు బొల్లాపల్లి ఎంఈవో పార్వతి, శావల్యాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గరికపాటి రవి, బిభువనేశ్వరి దేవి ఎస్.కె.సహనాజ్ బేగం, ఎస్.కె.హలీమా, టి.నిర్మల, మురకొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు పాలతో పాటు అనుబంధ ఆహారము తప్పనిసరి

తెనాలి, మేజర్ న్యూస్ చిన్నారులకు పాలతో పాటు అనుబంధ ఆహారము తప్పనిసరి అని జిల్లా ఇన్చార్జి మలేరియా అధికారి ధారావత్ రాజు నాయక్ అన్నారు. ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించడంలో వారి భవిష్యత్తు ఆరోగ్యవంత కరంగా ఉంటుందన్నారు. ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ తల్లిపాలు చిన్నారులకు ఇవ్వడం వల్ల పోషకాహార విలువలు కలిగిన కొలెస్ట్రామ్ అనే పదార్థము పిల్లలకు వ్యాధి నిరోధకత్వాన్ని కలుగజేస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సమాజంలో అందరికీ తెలియజేయాలని ఆశా కార్యకర్తలకు డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి తెలిపారు సహాయమలేరియాధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి




మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని వెక్టార్ హైజిన్ యాప్ పట్ల ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు శ్రీకంఠఉమాకాంత్, వంగల పున్నారెడ్డి ,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి హెచ్‌సీ లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కేంద్ర బృందం సందర్శన

మాచవరం, మేజర్ న్యూస్ . వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ టీమ్ మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనలో భాగంగా డాక్టర్. భవాని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డాక్టర్ మురళీ కృష్ణా జిల్లా క్షయ అధికారి ఎస్ టి ఓ అరుణ లు మంగళవారం సందర్శించారు. తదుపరి టీబీ వ్యాధితో బాధ పడుతున్న వారిని సందర్శించి వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు అందులో భాగంగా



పిహెచ్సి కి ఎదురుగ ఉన్నా ప్రేమ సమాజం నందు చిన్నారులను పలకరించి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్యులు డాక్టర్. ప్రసాద్ , డాక్టర్ అన్వేష్ ల తో కలసి వివరించడం జరిగింది.



# ఐక్యంగా పనిచేయండి ఆదర్శంగా నిలవండి

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా

ముప్పాళ్ల, మేజర్ న్యూస్ : ఐకమత్యంగా పనిచేసి సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ సమీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనసంగించారు. స్థానిక సాయిబాబా ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెదేపా మండల పార్టీ అధ్యక్షులు భక్తుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ





పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా మాట్లాడుతూ సభ్యత్వం తీసుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా గర్వపడదామన్నారు. దేశంలోనే క్రమశిక్షణ, అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతమన్నారు. వంద రూపాయల సభ్యత్వంతో రూ. 5 లక్షల బీమా సౌకర్యాన్ని తెలుగుదేశం పార్టీ అందిస్తోందన్నారు. నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ కార్యక్రమాన్నిబాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

చేబ్రోలు, మేనేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మడకా కృష్ణ చెన్నకేశవరావు అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఇన్వెస్టిగేషన్స్ ఆన్ కాంపాక్ట్ సీపీడబ్ల్యూ ఫెడ్ సర్కులర్లీ పోలరైజ్డ్ వైడ్ అండ్ డ్యూయల్ బ్యాండ్ యాంటీనాస్ ఫర్ 5జీ, వైర్‌లెస్ ల్యాన్ అండ్ శాటిలైట్ అప్లికేషన్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పచియానన్ ముత్తుస్వామి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 2 ఎస్‌సీఐ, 4 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన మడకా కృష్ణ చెన్నకేశవరావును వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మడకా కృష్ణ చెన్నకేశవరావును అభినందిస్తున్న వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు

# డిప్యూటీ సీఎంను కలిసిన గిరిజన ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు

**గుంటూరు, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, గెస్ట్ గాలెక్చరర్లు మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని ఈ సందర్భంగా తమ సమస్యలు విన్నవించుకున్నారు గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమను కాంట్రాక్టు లెక్చరర్లుగా మార్పు చేసి 2022 పీఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. శాంక్షన్డ్ పోస్టుల్లోనే తాము సంవత్సరాల తరబడి పని చేస్తున్నామని, అతి తక్కువ జీతా లు ఇస్తూ తమ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పట్ల డిప్యూటీ సీఎం.పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిం చారు. పూర్తి పరిశీలన నిమిత్తం సంఘం నాయకులను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా పిలిచి మాట్లాడారు.



# భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**గుంటూరు, మేజర్ న్యూస్**

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ప్రకటించింది. డిసెంబరు 6 నుంచి జనవరి 8 వరకు సదస్సులు నిర్వహించనున్నారు. 22ఏ, ఫ్రీహోల్డ్, భూ ఆక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించనున్నారు.

గ్రామ, మండల, జిల్లా స్థాయిలో షెడ్యూల్ ప్రకటించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి పిటిషన్లతో పాటు ఆర్టీజీఎస్ పోర్టల్ ద్వారా అర్జీలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 5 నుంచి గ్రామస్థాయిలో షెడ్యూల్ ప్రకటించాలని, సదస్సు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా స్థాయిలో పార్టీలు, ఎన్జీవోలు, రైతు సంఘాలను ఆహ్వానించనున్నారు. భూ వివాదాలు తగ్గించేలా రెవెన్యూ సదస్సులు ఉండాలని, భూ సమస్యల పరిష్కారానికి రుసుము వసూలు చేయొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆక్రమణల్లో భూములు కోల్పోయిన బాధితులకు అండగా ఉండాలని స్పష్టం చేసింది.

# పిఎంఏవై సర్వేను వేగవంతం చేయాలి

## - అధికారులు ఆదేశించిన గుంటూరు నగర కమిషనర్



గుంటూరు, మేజర్ న్యూస్ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎమినిటి కార్యదర్శులు పిఎంఏవై 2.0 డిమాండ్ సర్వేని వేగంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు ఆదేశించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు నగరంలో పిఎంఏవై 2.0 డిమాండ్ సర్వే పై మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఎమినిటి కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్నిఅదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) 2.0లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రుణాలు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృతనిశ్చయంతో ఉన్నాయన్నారు. అందులో భాగంగా పిఎంఏవై డిమాండ్ సర్వేని నగరంలోని ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో ఈ నెల 7వ తేదీలోపు పూర్తి చేయాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. పిఎంఏవై 2.0లో రూ.3 లక్షల వార్షిక ఆదాయం కల్గి దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారిలో గతంలో ప్రభుత్వం నుండి ఇంటి స్థలం పొంది, ఇంటి నిర్మాణంకు లోన్ తీసుకోని వారికి, స్వంత స్థలం ఉండి ఎటువంటి గృహ నిర్మాణ లోన్ పొందని వారు అర్హులన్నారు. అలాగే ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి నివాస స్థలం లేదా ఇళ్లు పొందని వారు కూడా పిఎంఏవై 2.0కు అర్హులన్నారు. ఎమినిటి కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పిఎంఏవై వెబ్ సైట్ లో వివరాలను అప్ లోడ్ చేయడం ద్వారా రాష్ట్రానికి, పిఎంఏవై2.0లో గృహాలు, ఇంటి లోన్ లు మంజూరు అవుతాయని, శనివారం నాటికి సర్వే పూర్తి కావాలని ఆదేశించారు. అనంతరం సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) సర్వేపై సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని ప్రతి వీధిలో ఉన్న ప్రతి పరిశ్రమ వివరాలు సేకరించి సర్వే అండ్ సపోర్ట్ యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, అందులో పని చేసే కార్మికుల సంక్షేమ పథకాలు అందించేందుకు సర్వే దోహద పడుతుంద౯న్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా కమర్షియల్ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్నవివరాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ శంకర్రావు, డిఈఈలు ప్రసాద్, సత్యనారాయణ, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.